PLATINUM JUBILEE YEAR

Visit Internet Edition @ www.jaminryot.com

స్థాపకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు

జీవితప్రదాత: నెల్లూరు శ్రీరామమూర్తి

# జమీన్ రైతు

సంపుటి: 75 | సంచిక: 16 | 14.4.2004 | బుధవారం | 20పేజీలు | విడిప్రతి: రూ.3.00



చంద్రబాబు ఎన్నికల నిధే కాదు, ప్రచారానికి హెలికాప్టర్ కూడా 'సహారా' సమకూరుస్తున్నది!

# 'చే' జిక్కునా? 'చే' జారునా?

మిడిమేళపు ఎండల వేడి కంటే మిన్నగా మండిపోతున్నది - ఎన్నికల రాజకీయం. నేతల నోళ్లలో నుంచి రాలి పడుతున్న విమర్శల నిప్పు సెగ చూసి సూర్యుడు చిన్నబోయే పరిస్థితి! అవేమి తిట్లు? అవేమి శాపనార్థాలు? ఇటు చంద్రబాబు, అటు వైఎస్ రాజశేఖరరెడ్డి లిరువురూ బూతు పంచాగ శ్రవణంలో దైవజ్ఞ రత్న బిరుదుకు అర్హత సంపా

గెలుపు పట్ల ఉభయ నేతలలో, ఉభయ పార్టీలలో వున్న ఉత్కంఠే అందుకు కారణం. ఇప్పుడు గెలవలేకుంటే ఇక ఎప్పటికీ వీలు కాదన్న నిజం కాంగ్రెస్ వాదులను ఉద్రేకానికి పురికొల్పుతుంటే; ఈ ఎన్నికలో విజయం ఆంధ్ర రాష్ట్రంపై తన జీవిత కాలపు పెత్తనానికి సోపానమన్న భావన చంద్రబాబును ఉద్వేగానికి గురి చేస్తున్నది. వరుసగా

వుంది. నేతలలో మరీ జాస్తి. మరొక ఐదేళ్ల తర్వాత ఇప్పటి కాంగ్రెస్ నేతలలో ముప్పాతిక భాగం రిటైర్‌మెంట్ తీసుకోవలసిందే. వ్యక్తిగతంగా డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డికి సైతం ఇది చిట్ట చివరి అవకాశం. ఇప్పుడు మిస్ అయితే ఆయన ఎక్కవలసిన రైలు జీవిత కాలం లేట్ అవుతుంది. అందుకే సాధారణ కార్యకర్త నుంచి, ముఖ్యమంత్రిత్వం



కాంగ్రెస్ ఎన్నికల పల్లకీ మోసే బోయిలు - డిఎస్, వైఎస్, అజాద్; సృష్టి, స్థితి, లయలు మూడూ ఈ త్రిమూర్తుల చేతల్లోనే కన్పిస్తున్నాయి.

దించుకొంటున్నారు. పొద్దున లేచి దిన పత్రిక తెరవాలంటే భయంగా వుంది. ఎన్నికల ప్రచార సభలలో వారు వాడుతున్న భాష, లేవనెత్తుతున్న అంశాలు, ఉపన్యాసాల సారాంశం చదువుతుంటే కడుపులో వికారం కల్గుతున్నది!

రెండు ఎన్నికలలో కాంగ్రెస్ ఓడిన సంగతి తెలిసిందే; ముచ్చటగా మూడవ సారి ఆ చరిత్ర పునరావృతమైతే ఆంధ్ర కాంగ్రెస్‌కు తమిళనాడు దుర్గతి ఖాయమని సాధారణ కార్యకర్త కూడా వ్యాఖ్యానిస్తున్నాడు. ఆ భయం అందరిలో

ఆశించే నేతల వరకు ఈ ఎన్నికను చావు బ్రతుకుల సమస్యగా పరిగణిస్తున్నారు.

అంత వరకు బాగానే వుంది; కాని ఆ పరిస్థితి తీవ్రతకు అనుగుణంగా

తొరవ 19వపేజీలో

### రిలయన్స్, ఎల్అండ్‌టి, సహారాల వాటా వందకోట్లు

# చంద్ర తేజానికి కుబేర కూటమి!

తెలుగుదేశం పార్టీని, చంద్రబాబు నాయుడిని ఈ ఎన్నికలలో గెల్పించడానికి దేశంలోని బడా పారిశ్రామిక సంస్థలన్నీ ఒక కూటమిగా ఏర్పడ్డాయని వెల్లడైంది. జాతీయ, అంతర్జాతీయ పారిశ్రామికులందరితో చంద్రబాబుకు దోస్తీ వున్న సంగతి తెలిసిందే! గత తొమ్మిదేళ్లుగా రాష్ట్రానికి పెట్టుబడులు రప్పించే ప్రయత్నం పేరిట ఆయన జరిపిన ప్రపంచ పర్యటనలు, సదస్సులు ఈ అవకాశం కల్పించాయి. బంగారు పిచుకలను ఎట్లా మచ్చిక చేసుకోవాలో చంద్రబాబుకు బాగా తెలుసు; బడా పారిశ్రామికులు, విదేశీ కుబేరులకు హైదరాబాదులో ప్రభుత్వ స్థలాలు, సదుపాయాలను ఉద్ర ఉడియంగా అప్పచెప్పడం ద్వారానే కాక; ఢిల్లీలో వారి తరపున లయజనింగ్ డ్యూటీ నిర్వహించడం ద్వారా కూడా వారికి సన్నిహితుడైనాడాయన: వాజ్‌పాయి ప్రధాని అయిన తర్వాత రిలయన్స్ కంపెనీ తరపున చంద్రబాబు వ్రాసిన సిఫార్సు లేఖలు 40 వరకు వున్నాయని ఒక సీనియర్ ఐఎఎస్ అధికారి తెలియజేశాడు. పి.ఎం.ఒ. ఫైళ్లలో అవి భద్రంగా వున్నాయి. గత ఏడెనిమిదేళ్లుగా ఢిల్లీలోని సంకీర్ణ ప్రభుత్వాలు చంద్రబాబు మద్దతుపై ఆధారపడి బ్రతక వలసిన స్థితిలో నడిచిన సంగతి తెలిసిందే. ఈ పరిస్థితిని ఆయన చాలా నేర్పుగా వాడుకొన్నాడు.

పారిశ్రామికులకు ప్రధానితో ఏ చిన్న పని పడినా చంద్రబాబుకు ఒక్క ఫోన్ కొడితే జరిగిపోయేది. ఆ రుణాన్ని ఇప్పటి ఎన్నికలలో తీర్చుకోవడం కోసమే ఈ



కూటమి ఏర్పడింది. వారికి చంద్రబాబు వంటి కార్యదీక్షపరుడి అవసరం ఎంతైనా వుంది. రేపటి ఎన్నికల తర్వాత కూడా ఎన్‌డిఎ ప్రభుత్వం ఏర్పడుతుందన్నది పారిశ్రామికుల నిశ్చితాభిప్రాయం. అది మరింత మైనారిటీతో వుంటుందనీ వారు భావిస్తున్నారు. అటువంటి బలహీన ప్రభుత్వం మనుగడలో చంద్రబాబు తెచ్చే పాతిక, ముప్పయ్ మంది ఎమ్పీలు కీలక పాత్ర పోషించవలసి వుంటుంది.

ఒక వేళ ఎన్‌డిఎ ప్రభుత్వ ఏర్పాటు సాధ్యం కాక పోయినా చంద్ర

తొరవ 19వపేజీలో

శ్రీనివాస న్యూరో స్పెషాలిటీ హాస్పిటల్ & సరస్వతి స్కానింగ్ సెంటర్

సండేమార్కెట్ దగ్గర, పంజాబ్ నేషనల్ బ్యాంకు ఎదురు, గాంధీనగర్, నెల్లూరు. ఫోన్: 2342023

న్యూరోఫిజీషియన్

పరికరములు

- E.E.G
- E.N.M.G

ప్రత్యేకతలు

- పక్షవాతము
- మూర్ఛరోగము
- తలనొప్పి
- నరముల మరియు కండరాలకు సంబంధించిన అన్ని రకముల వ్యాధులకు చికిత్స



డా॥ బి. శ్రీనివాసులురెడ్డి
M.D., DM(NIMS)
న్యూరో ఫిజీషియన్



డా॥ డి. సరస్వతి
M.D., RD
రేడియాలజిస్ట్

రేడియాలజిస్ట్

పరికరములు

- కలర్ డాప్లర్
- అల్ట్రా సౌండ్
- ఎక్స్‌రే

ప్రత్యేకతలు

- అల్ట్రాసౌండ్ గైడెడ్ యాస్పిరేషన్ & బయాప్సీలు
- అన్ని రకముల కాంట్రాస్ట్ స్టడీస్

ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా
ఉచిత వైద్య శిబిరం
మూర్ఛ / ఫిట్స్ వ్యాధులకు
తేది: 17-04-2004 శనివారం
ఉదయం 8.00గం॥ల నుండి
రాత్రి 8.00గం॥ల వరకు వైద్య
పరీక్షలు జరిపి అవసరమైన వారికి
ఉచితంగా మందులు మరియు
E.C.G., CT Scanలపై
50% రాయితీ ఇవ్వబడును.

ఈ శిబిరంలో పాల్గొనువారు ముందుగా ఫోన్ నెంబరు 0861 - 2342023 ద్వారా వారి పేరు నమోదు చేయించుకొనవలెను.

# మాదాల గెలుపు - ప్రగతికి పిలుపు





పల్లెతల్లి గుండె చప్పుళ్లు

వినగలిగిన వాడు

మెట్ట రైతన్నల సమస్యలకు

పరిష్కారం చూపగలవాడు

పట్టణ వాసుల బాధలన్నీ

తెలిసిన వాడు, తీర్చగలవాడు

అతిసామాన్యుడు... రాజకీయ విజ్ఞుడు

ఉద్యమకారుడు... మనందరివాడు

## శ్రీ మాదాల జానకిరాం

గెలుపు కావలి ప్రగతికి పిలుపు.



మన ఎన్నికల గుర్తు

కావలి నియోజక వర్గ

తెలుగుదేశం కార్యకర్తలు

Space Donated by : Nellore Dist. TDP, Nellore.



# 'బీద మనసు గొప్ప'





రాజకీయ రంగంలో ఆణిముత్యం
నీతి నిజాయితీల నిలువుటద్దం
ప్రజా సేవలో తరించాలన్న తత్వం
అణిగి మణిగి ఉండే మనస్తత్వం
'బీద' మస్తాన్‌రావుకే స్వంతం
ఆయన నాయకత్వం -
మంచికి ప్రజల పట్టాభిషేకం
అందుకే

**'బీద'ను ఆదరిద్దాం - ఆశీర్వదిద్దాం**



**సైకిల్ గుర్తుకే మన ఓటు**

**పోలింగ్ తేది 26.4.2004**

Advertisement sponsored by Dist. Telugu Desam Committee, Nellore.

# ఎవరు కోటీశ్వరులో అర్థం కావడం లేదు!

సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డికి తన మీద తనకు చాలా నమ్మకం. అది ఆయన తప్పు కాదు. ఆయనకు వచ్చిన రాజకీయ అవకాశాలు ఆ పరిస్థితి కల్పించాయి. వెనుక ముందు ఎవరూ లేరు; చెప్పుకోదగిన రాజకీయ కుటుంబం కాదు; నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి బంధుత్వం పెద్దగా పని చేయలేదు. తన వారసత్వానికి ప్రసన్న వుండనే వున్నారు కదా? ఆర్థిక స్థోమత లేదు. కాని ఎమ్మెల్యే అయినారు, మంత్రిగా ఎదిగారు, జిల్లాకు తానే నాయకుడిననిపించుకున్నారు. ఇదంతా తన రాజకీయ నైపుణ్యం అని ఆయన భావన. అదృష్టం కల్సి వచ్చి అవకాశాలు తోసుక వచ్చాయని గ్రహించి వుంటే అంతగా ఆత్మవిశ్వాసం అతిశయించి వుండేదికాదు. ఆ నమ్మకంతో చంద్రమోహన్ ప్రవర్తన తీరు మారింది. మాట దురుసుతనం హెచ్చింది. మంత్రిగా వున్నారు కాబట్టి ఆయన ఎంత తుస్కారంగా మాట్లాడినా జనం సహించారు. అది తన ఘనత కాదు, తన పదవి మహత్యం అన్న స్పృహ కల్గలేదు ఎప్పుడు. ఇప్పుడు కల్గినా ఉపయోగం లేదు; చాలా సమయం మించి పోయింది. ఈ తీరు ఆయన అనుచరులలో, ఆత్మీయులలో కూడా లోలోపల అసంతృప్తి పెంచింది. కాని ఎవరూ బయటపడలేదు. అదును కోసం ఎదురు చూస్తూ వుండినారు. అందుకు ఎన్నికలకంటే మించింది ఏమి వుంటుంది?

సర్వేపల్లి నియోజకవర్గంలో చంద్రమోహన్‌రెడ్డికి తిరుగు వుండకూడదు. అక్కడ పరిస్థితి అటువంటిది. పదేళ్లుగా తిరుగులేని పెత్తనం చేశాడు. ఈ పదేళ్లు అధికార పార్టీ తెలుగుదేశమే. కాంగ్రెస్ తరఫున పెద్దరికం చేసిన సివి.శేషారెడ్డి కాలం మార్పును గ్రహించలేక కాంగ్రెస్ వాదులలోనే పలచనై పోయాడు. మరొకరెవ్వరూ ఆ నియోజకవర్గంలో వేలు పెట్టలేదు. చంద్రమోహన్‌రెడ్డి నిజంగా రాజకీయ నేర్పరి అయివుంటే ఈ పాటికి సర్వేపల్లి మరొక కుప్పం వలెనో, కనీసం కోవూరు వలెనో తయారై వుండాలి. అణిచివేతతో కాక అభిమానంతో ప్రత్యర్థులను మంచి చేసుకోవాలని ఆలోచన ఒకటి కల్గి వుంటే చంద్రమోహన్‌రెడ్డి నిజంగా

## సర్వేపల్లి రాజకీయ పరామర్శ

తిరుగులేనినేత అయివుండేవాడు. పూళ్లకు పూళ్లు ఆయన కంచు కోటలుగా మారి వుండేవి. కాని ఇప్పుడు పూళ్లకు పూళ్లు ఆయన పొడ గిట్టని ప్రాంతాలుగా మారుతున్నాయి.



అలుకమాని, ఆదాల ప్రభాకరరెడ్డి వెంట జీపెక్కి తిరుగుతున్న డిసిసి అధ్యక్షుడు సివి.శేషారెడ్డి.

ఈ పోబిడి కనిపెట్టినందు వల్లనే ఆదాల ప్రభాకరరెడ్డి సర్వేపల్లిని ఎంచుకున్నాడు. మహా బలవంతుడిగా కన్పించే చంద్రమోహన్‌రెడ్డి కిలెరిగి వాత పెడితే మహా బలహీనుడుగా మారిపోతాడన్న నమ్మకం ప్రభాకరరెడ్డికి. కొడితే కుంభస్థలం కొట్టాలి తప్ప పిచ్చుక మీద తన బ్రహ్మాస్త్రం ప్రయోగించకూడదన్న ఆలోచనతో ఇక్కడ పోటీకి దిగారు. ప్రభాకర్‌రెడ్డికి సర్వేపల్లి కొత్త కాదు. నార్తు మోపూరు స్వగ్రామమైనా పుట్టింది, పెరిగింది, చదివింది ఇక్కడే. సగం గ్రామాలలో బంధుత్వాలున్నాయి. జికెరెడ్డి వంటి రాజకీయ దిగ్గజం అండ వుంది. సివి.శేషారెడ్డి పట్ల నమ్మకం లేని కాంగ్రెస్‌వాదులందరూ కలిసి ఆయనను చాలా కాలం నుంచి ఇక్కడకు రమ్మని వత్తిడి చేస్తుండినారు. ఒకవైపు ఆనం సోదరుల సహకారం; మరొకవైపు ఈదగాలి సోదరులు, తిక్కవరపు బలరామిరెడ్డి వంటి వారి మద్దతు; మూడవ ప్రక్క తెలుగుదేశంలోనే వుండి చంద్రమోహన్‌రెడ్డికి వెన్నుపోటు పొడవడానికి సిద్ధపడిన వారి అజ్ఞాత సహాయం లభిస్తున్నాయి ఆయనకు. ఇంకేమి కావాలి పోటీకి?

ప్రభాకరరెడ్డి వస్తే గతంలో అల్లూరులో వలెనే ఇక్కడ ద్రవ్యం ద్రవమై పారుతుందన్న అభిప్రాయం, ఆశ వుండింది. ఆ తాకిడికి చంద్రమోహన్‌రెడ్డి నిలువగలడా అని భయపడ్డారు తెలుగుదేశం వాదులు. కాని తీరా ప్రచారం పుపందుకునేసరికి పరిస్థితి చూస్తే అంతా తారుమారు. చంద్రమోహన్‌రెడ్డి వనరుల ఉధృతికి ప్రభాకరరెడ్డి తల్లడిల్లి పోతున్నాడు. తన వద్దనే అంత ధనం వుండిందో లేక ప్రభాకరరెడ్డి పట్ల అపార ద్వేషం పెంచుకున్న చంద్రబాబు ఆయన్ను ఎట్లయినా అక్కడే నిలువరించాలన్న పంతంతో మూటలు అందిస్తున్నాడో తెలియదు కాని - తెలుగుదేశంతో ప్రచారంలో పోటీ పడలేక పోతున్నాడు ప్రభాకరరెడ్డి. దొంగ నలుగురితో కలిపి దొంగ దొంగ అని అరిచినట్లు - కోటీశ్వరులు తనపైకి దాడికి వస్తున్నారని పెద్ద ఆగం చేశాడు చంద్రమోహన్. ఇప్పుడు తానే కోట్లు క్రుమ్మరించడానికి సిద్ధంగా వున్నాడు.

వీరిద్దరి ప్రచారం కూడా ఉడుకు మిడుకుగా వుంది. ఒకరి మీద ఒకరు

తరువ 10వ పేజీలో




## కొమ్మి విజయం
## ఆత్మకూరు ప్రజల విజయం





## ఇదే మన కొమ్మి లక్ష్మయ్య ఎన్నికల గుర్తు

ఆత్మకూరు ప్రజల ఆత్మగౌరవానికి,
పౌరుషానికి నిజాయితీకి ప్రతీక మన కొమ్మి లక్ష్మయ్య.

ఒకవైపు అధికార బలం మరోవైపు ధన బలం
మధ్యలో **కొమ్మి లక్ష్మయ్యకు ప్రజా బలం**

**పోలింగ్ తేది 26-4-04**

మనందరి ఆశీస్సులతో, అండదండలతో ఇండిపెండెంట్ అభ్యర్థిగా ఎన్నికల
సమరాంగణంలో దూసుకుపోతున్న మన నేతకు ఎన్నికల సంఘం
**విమానం గుర్తు** ను కేటాయించింది.



మన పవిత్రమైన ఓటును విమానం గుర్తుపై వేసి
అత్యధిక మెజార్టీతో గెలిపించుకొందాం.

...ఆత్మకూరు నియోజకవర్గ కొమ్మి అభిమానులు

**ఆత్మకూరు నియోజకవర్గ గగనతలంపై విమానం దూసుకు పోవడం ఖాయం, విజయం తథ్యం**

---

## సమర్థతకు చోటివ్వండి - విజయరామిరెడ్డిని గెలిపించండి


స్వర్గీయ ఎన్.టి.రామారావు


శ్రీ ఎ.బి. వాజ్‌పాయి


శ్రీ ఎం.వెంకయ్య నాయుడు


శ్రీ మాదాల జానకిరాం



అన్ని గ్రామాల సమస్యలు తెలిసినవాడు
అర్ధరాత్రి పిలిచినా పలికేవాడు, మనలో ఒకడు, విద్యాధికుడు,
ఉదయగిరి అభివృద్ధి కోసం నిర్విరామంగా శ్రమిస్తూ
బడుగు బలహీనవర్గాల అభివృద్ధికై
నిరంతరం కృషి చేస్తున్న
**శ్రీ కంభం విజయరామిరెడ్డి** గారిని
గెలిపించ ప్రార్థన





**సైకిల్ గుర్తుకే మన ఓటు**
**పోలింగ్ తేది 26.4.2004**

**... ఉదయగిరి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు**

Space Donated by Nellore Dt. Telugu Desam Party

# సిత్రాలు సేయరో శివుడో.. శివుడా...!

## ఓటు కోసం ఎన్ని పాట్లో? ప్రచార పర్వంలో అభ్యర్థులు వేసే వేషాలు, చేసే చేష్టలు సచిత్రంగా తిలకించండి!



ఆనం వివేకానందరెడ్డి మందిరమేదైనా మైమరచిపోతాడు; మసీదులో చూడండి - ఆ తాదాత్మ్యత.



మైసూరు మహారాజులు కారు - నెల్లూరు బిజెపి అభ్యర్థులు సురేష్‌రెడ్డి, బాలకొండయ్య; జైన్ సత్కార దృశ్యం!



ఓటుకు వయస్సు వ్యత్యాసం లేదు; పండు ముసలి ఆసరాతో నడుస్తున్న ఆదాల ప్రభాకరరెడ్డి.



కన్నబిడ్డలను వెంటబెట్టుకొని వచ్చిన ప్రచార కూలి.

పైన, క్రింద వరుసల్లోని చిత్రాలు - వారి ఓటు సిత్రాలకు సాక్ష్యం. ఆ ప్రక్క, ఈ ప్రక్క దృశ్యాలు - వీరి కూలీ వేషాలకు రుజువు. ఓటున్న మా రాజుకు కోటి దండాలంటూ ఇల్లిల్లూ తిరిగి మొక్కాలంటే - వెన్నంటి వచ్చే కార్యకర్తలు కరువై పోయిన పాడు రోజు లివి. అట్లని అభ్యర్థి ఒక్కడూ లింగు లింగుమంటూ వంటరిగా తిరిగితే - అబ్బే... అయ్యగారి పని అయిపోయి నట్లుందే - అని మనమే పెదవి విరి చేస్తాం! వెంట నిండుగా, కళకళమంటూ రున్నారిప్పుడు. కూటి కోసం, కూలి కోసం ఏ జెండా పట్టడానికైనా వీరు రెడీ! ఈ రోజు కాంగ్రెస్, రేపు బిజెపి, ఆవలెల్లుండి తెలుగుదేశం... కాదేదీ కూలీకి అనర్హం! బేల్దారికి సిమెంట్ అందించడానికో, మగకూలి త్రవ్వి పోసిన మట్టి తట్టకెత్తడానికో అయితే వెంట పిల్లా, పాప వుంటే యజమాని ఒప్పు కోడు; మేస్త్రీ కసురుకొంటాడు. ఓట్లు బుట్టలతో నింపడానికి వెళ్లే పనిలో ఆ అభ్యంతరాలేవీ లేవు. ఈ ప్రక్కనున్న ఫొటోలోని మహిళ అందుకే తన ఇద్దరు

## కూటి కోసం... కూలి కోసం

జనం కన్పడాలంటే కూలీల మీద ఆధార పడక తప్పడం లేదు. వారు కూడా అంతా మగవాళ్లే అయితే... ఆయన గారి అభ్యర్థిత్వానికి ఆడవాళ్ల స్పందనే లేదని చూసే వారంతా మెటి కలు విరిచేస్తున్నారు. అందుకని ఆడ కూలీలూ తప్పడం లేదు. ఆ పార్టీ అయినా, ఈ పార్టీ అయినా, ఏ పార్టీ అయినా అదే పరిస్థితి. రోజుకు ముప్పయ్ రూకలు ఇచ్చేటట్లు బేరమాడి, కడుపు నిండా అన్నం పెడతామని హామీ ఇస్తే ఎన్ని వందల మంది కూలీ కార్యకర్తల నైనా సరఫరా చేసేందుకు కాంట్రాక్ట

పిల్లలను ఆనందంగా తన వెంటే త్రిప్పు తున్నది. ఎండకు ఆర్చుకు పోయిన గొంతును తడుపుకొంటున్న మరొక మహిళా కూలీ కార్యకర్త - ఆ ప్రక్క ఫొటో!

టౌన్‌లోనే కాదు - పల్లెలకు వెళ్లే టప్పుడూ అభ్యర్థులకు ఈ కూలి పాట్లు తప్పడం లేదు. తమ వెంట పది పన్నెండు వాహనాల నిండా తీసుక వెళ్తున్నారు. అభ్యర్థి జీపెక్కి దండం పెడితే, వీరు కాలి నడకన కాగితాలు పంచుతున్నారు. ఇంత వరకు తెలిసిన

తొరవ 19వపేజీలో



విరామంలో గొంతు తడార్చుకొంటున్న మరో మహిళా కూలి!



ప్రచార యాత్రలో తురంగాల పాత్ర.



అల్లూరు మస్తాన్ రావు ఆనంద తాండవం.



ఆనం రామనారాయణరెడ్డికి ముత్తయిదు దీవెనలు.

# మన ఇంటి మహాలక్ష్మి - నేదురుమల్లి రాజ్యలక్ష్మి











శాసన సభ వేదికగా వెంకటగిరి
నియోజకవర్గ సమస్యలపై
పోరాటం చేసిన సమరశీలి
ప్రజా ప్రతినిధిగా ప్రజల సన్నిధే పెన్నిధిగా
వెంకటగిరి నియోజకవర్గమే ఆవాసంగా
మనందరికీ గర్వకారణమై
రాజకీయ ఆభరణమైన

**శ్రీమతి నేదురుమల్లి రాజ్యలక్ష్మి**

విజయం - సమర్థులకు ప్రజలు అందించే
అపురూప పురస్కారం.



**కాంగ్రెస్ హస్తం పేదల నేస్తం**

**పోలింగ్ తేది: 26-04-2004**

**వెంకటగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు**

Space donated by Dist. Congress Committee, Nellore


ఆత్మకూరు ఆత్మీయుడు - పేద ప్రజల ఆత్మబంధువు
ఎంత ఎదిగినా
ఒదిగి ఉండేవాడు
సంపన్నుడైనా
సమభావం కలవాడు
ప్రజా నాయకుడైనా
ప్రజా సేవకుడిగానే ఉండేవాడు
మనవాడు - మనందరివాడు
ఆత్మకూరు నియోజకవర్గ ఆత్మబాంధవుడు
బిజెపి అభ్యర్ధి
శ్రీ బొల్లినేని కృష్ణయ్య నాయుడును
గెలిపిద్దాం - ప్రగతికి స్వాగతం చెబుదాం!
ఇదే మన
ఎన్నికల గుర్తు
Space Donated by
Dist. BJP & TDP
Committees

# పనులు చేసిన వారికి ప్రజల శాపాలు తప్పవా?

కాసే చెట్టుకే రాళ్ల దెబ్బలు తగులుతాయి; పని చేసే రాజకీయవాదికి ప్రజల నుంచి చెప్పు దెబ్బలు తగులుతాయి. నేను ఎన్నికైతే అంత అభివృద్ధి చేస్తా, ఇంత అభివృద్ధి చేస్తాను అని ప్రగల్భాలు పలుకుతున్నారు - అభ్యర్థులు. కాని వారికి తెలియని నిజం అభివృద్ధి పనుల జోలికి వెళ్లే కొద్ది ఎదురు దెబ్బలు ఎక్కువవుతూ వుంటాయి. ఏ పని చెయ్యని ఎమ్మెల్యేకి ఎటువంటి ఇబ్బంది రాదు; ఎంతో కొంత చేసిన

## ఉదయగిరిలో కంభం కడగండ్లు

ఎమ్మెల్యేకు అన్నీ సమస్యలే. చేసింది చాలదన్న అసంతృప్తి; మాకు చెయ్యలేదు అని అలిగేవారి నిష్ఠూరాలు; చేసిన పనిలో తప్పు ఒప్పుల పరిశీలన వంటి వన్నీ వీరికి మాత్రమే ఎదురయ్యే ఇబ్బం దులు. ఉదయగిరి ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి పరిస్థితి ఆ తీరులోనే వుంది ఇప్పుడు. దాదాపు 350కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి కార్యక్రమాలు జరిపించాడు విజయరామిరెడ్డి. సామాన్యమైన విషయం కాదిది. ఎంతో శ్రమపడితే తప్ప సాధ్యం కాదు. జిల్లాలోని మరే నియోజకవర్గంలో కూడా ఇంత విస్తృత స్థాయి పనులు జరగలేదనడం నిజం. అంత పని చేసిన వాడు ఓటు అడగడానికి వెళితే - పూల దండ వేసి నువ్వెందుకయ్యా రావడం; మేము నీకే కదా వేస్తాం అనాలి ఆ పల్లెల జనం. కాని ఇప్పుడు అక్కడ జరుగుతున్నది అందుకు పూర్తి వ్యతిరేకం.

చేసిన పనుల వల్ల తమకు కలిగే మేలు వారు మరచిపోయారు. ఆ పనులను అడ్డం పెట్టుకొని విజయరామిరెడ్డి అనుచరులు కాంట్రాక్టుల ద్వారా లక్షలు ఆర్జించారని; ఇందిరా ఆవాస్ యోజన పథకం క్రింద కట్టిన ఇళ్లలో కొన్నింటిని ఆయన అనుచరులు బినామి పేర్లతో స్వంతం చేసుకొన్నారని విమర్శలు విన్పిస్తున్నాయి. ప్రచారానికి ఏ గ్రామం వెళ్లినా ఇదే సమస్య. కొన్ని చోట్ల నడి వీధిలో నిలేసి మరీ తిడుతున్నారు. మాకు వరగబెట్టింది ఏమిటి అని ప్రశ్నిస్తున్నారు. వారిని సమాధాన పరచడంతోనే ఆయనకు పొద్దు గడిచి పోతున్నది.

కాంగ్రెస్ అభ్యర్థి మేకపాటి చంద్రశేఖరరెడ్డికి ఈ పేచీ లేదు. ఆయనెప్పుడు కూడా ఎమ్మెల్యేగా గెలిచింది లేదు.

తొరవ 10ఎ పేజీలో

# రైతులే నిర్ణాయక శక్తులు

ఎన్నికలలో పార్టీలు లేదా అభ్యర్థుల జాతకాలు తిరగ రాయగల శక్తి రైతాంగానికి మాత్రమే వున్న అతి కొద్ది నియోజకవర్గాలలో రాపూరు ప్రథమ స్థానంలో వుంటుంది. గ్రామ స్థాయిలో వర్గాలు, కులాలు వంటి వాటికి ప్రమేయం వున్నప్పటికీ అంతిమంగా రైతు మనోభావాలకు అనుగుణంగా మాత్రమే ఫలితం ఆధారపడి వుంటుంది. అభ్యర్థులకు పరమ చికాకు కల్గించే నియోజకవర్గం ఇది. తూర్పున బంగాళాఖాతం నుంచి పడమట వెలిగొండల వరకు తిరగాలి; నాగరికతకు దూరంగా బ్రతికే కొండ క్రింద పల్లెలున్నాయి. నెల్లూరు టౌన్ ఓటర్లూ వున్నారు. ప్రచారం పెద్ద పనిష్మెంట్. పది పన్నెండు మైళ్లు వెళ్తే కాని వూరు కనపడదు. తీరా కాళ్లీడ్చుకుంటూ వెళ్తే అక్కడ వుండేది వంద, రెండు వందల ఓట్లు. ఎటువంటి వాడికైనా చికాకే కదా?

ఈసారి ఎన్నికలలో రైతులు ప్రభుత్వం పట్ల తీవ్రమైన ఆక్రోశం, ఆవేశం వ్యక్తం చేస్తున్నారు. కండ్లేరు ప్రాజెక్ట్ కట్టి కూడా దండగ చేశారని రైతులను కలిచివేస్తున్న సమస్య. తమ నియోజకవర్గం నడిబొడ్డున రిజర్వాయర్ వున్నప్పటికీ చుక్క నీరు గ్రామాలకు అందడం లేదు. అడుగు బొడుగు కూడా మోటార్లు పెట్టి తోడి తిరుపతికి, మద్రాసుకు పంపుతున్నారు తప్ప, రాపూరు పల్లెలకు నీరివ్వాలన్న ఆలోచనే ప్రభుత్వం చేయడం లేదు. గతంలో ఈ అంశంపైనే కాంగ్రెస్ ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి నిరాహార దీక్ష చేశారు. అయినా ప్రభుత్వంలో చలనం లేదు. నీటి కరువు వల్ల గత రెండేళ్లుగా రైతాంగం పడుతున్న బాధలు అన్ని ఇన్ని కావు. వేలాది ఎకరాలలో నిమ్మ తోటలు నిలువునా ఎండిపోయాయి. ఆ రైతు కుటుంబాలు నష్టట మునిగిపోయాయి. వారి ఆర్థిక పరిస్థితి పూర్తిగా చితికి పోయింది.

తెలుగుదేశం అభ్యర్థి ఎల్లసిరి

## కండ్లేటి నీటి సమస్య రాపూరు రాజకీయాన్ని నడిపిస్తున్నది!

శ్రీనివాసులురెడ్డికి ఈ సమస్య తెలుసు. అయితే ఆయనకు రైతులతో వ్యక్తిగత సంబంధాలు బాగానే వున్నాయి. అందువల్ల వారిని సర్దబెట్టుకోగలనన్న నమ్మకంతో వున్నాడు. శ్రీనివాసులురెడ్డికి వున్న ఒకే ఒక మంచి గుణం ఎవరితోనైనా కలిసి పోవడం. ఈ ఎన్నికల ప్రచారంలో అది ఆయనకు బాగా ఉపయోగపడుతున్నది. లేకుంటే రైతులలో వున్న ప్రభుత్వ వ్యతిరేకత ఆయనను వూళ్లలోకి అడుగు కూడా పెట్టకుండా చేసి వుండేది. అయితే రాపూరు తెలుగు నేతలలో ఈ సయోధ్యత కన్పించడం లేదు. కమ్మ కులస్తులందరూ ఎల్లసిరి పేరు చెపితే మండి పడుతున్నారు. తెలుగు దేశం పట్ల తమకు గల అభిమానం చంపుకొని మరీ ఆయన్ను ఓడించాలన్న పట్టుదలలో వున్నారు. పొదలకూరు కమ్మ నేత భద్రయ్య చౌదరి వంటి వారు నేరుగా కాంగ్రెస్‌లో చేరి వ్యతిరేకిస్తుంటే; సువ్వల మంజుల, బలరామ నాయుడు వంటి వారు తెలుగుదేశంలో కొనసాగుతూనే అపకారం చేస్తున్నారు. రావుల అంకయ్య గౌడ్, గోను రాఘవరెడ్డి, రావిళ్ల మస్తానయ్య తదితర నేతలు మాత్రం ఎల్లసిరికి అనుకూలంగా ప్రచారం చేస్తున్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి ప్రతిపక్ష ఎమ్మెల్యే కాబట్టి రైతులెవరూ ఆయన్ను నిలదీసే పరిస్థితి లేదు. పైగా రైతుల కోసం పోరాడే వ్యక్తిగా పేరు వుంది. తెలుగుదేశం నుంచి వచ్చే వారు తప్ప కాంగ్రెస్ నుంచి వెళ్లే వారు ఎవరూ లేకపోవడంతో ఆయన ఎన్నికల యంత్రాంగం సుకరంగా నడిచి పోతున్నది. ఈసారి కమ్యూనిస్టుల సహకారం లభించడం రామనారాయణ అదృష్టం.

రాపూరులో ఈ ఎన్నికల్లో అభ్యర్థులపై ఇష్టా ఇష్టాలకంటే అధికంగా ప్రభుత్వంపై అనుకూల, వ్యతిరేకతలే కీలక పాత్ర పోషించనున్నాయన్నది నిజం.

బ్రాహ్మణ వివాహ సంబంధాలకు
సంప్రదించండి
ఫోన్: 0861 - 2316351


# శ్రద్ధాంజలి



కీ॥శే॥ కలవకూరు చంద్రకళ (K.V.R)
మరణం : 12-4-2004

సహనశీలి, అమృతమూర్తి, నిరంతరం
తన వారి యొక్క శ్రేయస్సును ఆకాంక్షించే
**కీ॥శే॥ కలవకూరు చంద్రకళ (K.V.R)**
మరణం మాకు తీరని లోటు.
వారి ఆత్మకు చిరశాంతిని కలుగజేయమని
భగవంతుని ప్రార్థిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

భర్త : కలవకూరు శ్రీనివాసుల రెడ్డి
బావ : కె.వి. రమణారెడ్డి
మరుదులు - మరదళ్ళు :
కె. సుధాకర్‌రెడ్డి - సుదర్శనమ్మ
కె. ప్రభాకర్‌రెడ్డి - సూర్యకళ
కె. విజయశేఖర్‌రెడ్డి - శైలజ
కుమారులు - కుమార్తెలు
మరియు K.V.R. Bros. & Sons

పెద్దకర్మ : తేది 22-4-2004, గురువారం
వి.ఆర్.సి. సెంటర్‌లోని మా స్వగృహమున జరుగును.
కావున తెలియజేయడమైనది.

# కాంగ్రెస్‌కు ఓటేద్దాం - సుందరరామిరెడ్డిని గెలిపిద్దాం




స్వర్గీయ ఇందిరాగాంధీ


స్వర్గీయ రాజీవ్‌గాంధీ


శ్రీమతి సోనియాగాంధీ


శ్రీమతి ప్రియాంక గాంధీ


శ్రీ నేదురుమల్లి జనార్ధనరెడ్డి


డా॥ వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి


శ్రీ డి.శ్రీనివాస్

పూటకో మాట, రోజుకో పాట, ఏడాదికో పార్టీ...

కయ్యాల నేతలు, కలహాల కాపురాలతో నిత్యం విసిగి వేసారి పోతున్నాం...

ఈ సమస్యలన్నిటికీ పరిష్కారం - **బొమ్మిరెడ్డి సుందరరామిరెడ్డి** నాయకత్వం!

కక్షలు, కార్పణ్యాలు లేని పాలనకు - ఆయన గెలుపే సమాధానం

ఆత్మకూరు నియోజక వర్గ అభివృద్ధికి శుభ సూచకంగా

కాంగ్రెస్ పార్టీకి ఓటేద్దాం

**బొమ్మిరెడ్డి సుందరరామిరెడ్డి** గారిని గెలిపిద్దాం.

**హస్తం గుర్తుకే మన ఓటు**

పోలింగ్ తేది : 26-04-2004

హస్తం గుర్తుకే
మన ఓటు

## కలువాయి మండల కాంగ్రెస్ నాయకులు


మేకపాటి కృష్ణారెడ్డి


చల్లా విశ్వనాథరెడ్డి


ఎస్.కె. కాలేషా


మల్లు పెంచలరెడ్డి


చల్లా జయరామిరెడ్డి

# ప్రగతికి పిలుపు - సుందరరామిరెడ్డి గెలుపు




శ్రీమతి సోనియాగాంధీ


శ్రీ నేదురుమల్లి జనార్ధనరెడ్డి


డా॥ వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి

మన కష్టసుఖాల్లో భాగస్తుడు

పిలిస్తే పలికేవాడు, రమ్మంటే వచ్చేవాడు

జనం మధ్య జనంతోనే వుండేవాడు

**డాక్టర్ బి. సుందరరామిరెడ్డి**

మన వాడు - ఆత్మకూరు ఆత్మీయుడు

అందుకే ఆయనకు ఓటేద్దాం

ప్రజల మనిషిని ఎమ్మెల్యేను చేసుకొందాం

హస్తం గుర్తుకే
మన ఓటు

**... ఆత్మకూరు నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తలు**

Space donated by Dist. Congress Committee, Nellore

# మేకపాటికి లేదు సాటి


శ్రీమతి సోనియాగాంధీ


శ్రీ నేదురుమల్లి జనార్ధనరెడ్డి


డా॥ వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి


శ్రీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి


శ్రీ మాగుంట శ్రీనివాసులురెడ్డి



ప్రజా సేవే పరమావధిగా
ఉదయగిరి అభివృద్ధే ధ్యేయంగా
పదవిలో ఉన్నా లేకున్నా
ప్రజల మధ్యలో ఉండే మనవాడు
పిలిస్తే పలికేవాడు
రైతు బాంధవుడు - పేదలకు ఆప్తుడు
ఉదయగిరి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి

**శ్రీ మేకపాటి చంద్రశేఖరరెడ్డి గారిని**

గెలిపిద్దాం - నిజాయితీకి స్వాగతం చెబుదాం!



**హస్తం గుర్తుకే మన ఓటు**

**పోలింగ్ తేది : 26-04-2004**

**... ఉదయగిరి నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తలు**

Space donated by Nellore Dist. Congress Committee

# ఆదాలకు పడదాం విజయహారతి



శ్రీమతి సోనియాగాంధీ



శ్రీ నేదురుమల్లి జనార్ధనరెడ్డి



డా॥ వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి



ఆదాలకు!

రాజకీయం వ్యాపారం కాదు!

ప్రజా సేవకు అదొక రాజమార్గం

సంపన్నుడిగా వుండి ప్రజాసేవకుడయ్యాడు

ప్రజా సేవ ముసుగులో సంపన్నుడు కాలేదు

త్యాగ నిరతి ఆదాల రీతి

కలిసి పడదాం ఆయనకు విజయహారతి

## ఆదాల గెలుపు - సర్వేపల్లి ప్రగతికి మలుపు

**కాంగ్రెస్ హస్తం పేదల నేస్తం**

**పోలింగ్ తేది: 26-04-2004**

హస్తం గుర్తుకే

మన ఓటు

సర్వేపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు,

కార్యకర్తలు, అభిమానులు

Space donated by Dist. Congress Committee, Nellore

# చెప్పిన మాట వినేవాడు, చెప్పు చేతల్లో వుండేవాడు!



మన ఎమ్మెల్యే ముందు మనం చేతులు కట్టుకొని నిలబడడం మంచిదా?
లేక, మనం చెప్పిన పని చేసుకొచ్చే ఎమ్మెల్యేని గెల్పించడం మంచిదా?
మొదటి పరిస్థితి ప్రతి కోవూరు పౌరుడికీ తెలుసు
రెండవ కోరిక తీరాలంటే
కోవూరు నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి

## పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డికి

ఓటు చేయడమొక్కటే మార్గం!







'హస్తం' గుర్తుకే మీ ఓటు
పోలింగ్ తేది: 26.04.2004

పేదలకు నిజమైన గౌరవం
ఇందిరమ్మ రాజ్యంలోనే సాధ్యం
కోవూరు ప్రజలకు విలువైన సేవ
పోలంరెడ్డి ద్వారా సుసాధ్యం!

Space Donated by Dist, Congress Committee